క్లుప్తంగా

నేడు కళా తపస్వి విశ్వనాథ్ సంతాప సభ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇటీవల మృతి చెందిన ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ సంతాప సభ స్థానిక వైఎంహెచ్ఏ హాలులో మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఏర్పాటు చేసినట్టు హిందూ యువజన సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. సాంస్కృతిక సేవా సంస్థలు, కళాకారులు, కళాభిమానులు, విశ్వనాథ్ అభిమానులు పాల్గొని నివాళులర్పించాలని కోరారు.

యూరియా కొరత రానివ్వొద్దు

ఏలూరు (టూటౌన్): రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. యూరియా కొరత ధాన్యం బకాయిలు తదితర సమస్యలపై స్థానిక అన్నే భవన్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. యూరియా బస్తా ధర రూ.266 ఉండగా బయట రూ.300లకు కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. అధిక ధరలకు అమ్ముతోన్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరీఫ్ ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని, పౌల్ట్రీ రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గండి రాజా, నున్న శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉరుసు ఉత్సవాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక గొలుసుల పంజాగా గుర్తింపు పొందిన హజరత్ మౌలా అలి మహాత్ముని దర్గాలో ఈ నెల 8వ తేదీ నుంచి ఉరుసు మహోత్సవాలు నిర్వహించనున్నట్టు దర్గా వంశపారంపర్య ముజావర్లు ఎండీ వజీర్ అలి, ఎండీ గాలబ్ అలి, ఎండీ మౌలా అలి ఒక ప్రకటనలో తెలిపారు. 8 ఉదయం కరీమా, ఖురాన్ పారాయణ, రాత్రి హజరత్ మౌలాఅలి మహాత్ముల వారి బయన్, దరూద్ సలాం, ఫాతెహా ఖానీ, సందల్ షరీఫ్ కార్యక్రమాలు, 9వ తేదీ సాయంత్రం దీపారాధన, అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

9న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 9వ తేదీన వేదిక నిర్వహించనున్నట్లు సీజీఆర్ఎఫ్ చైర్మన్ బి.సత్యనారాయణ, ఈపీడీసీఎల్ ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆర్ఆర్‌పేట విద్యుత్ భవన్‌లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల్లో సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, బిల్లులో పేరు మార్పిడి, సరఫరా పునరుద్ధరణలో ఇబ్బందులు, నియంత్రికల మార్పిడి తదితరాలపై ఫిర్యాదులు అందివచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ చైర్మన్, సభ్యులు హరిబాబు, పి.శ్రీనివాస్, బాలాజీ ప్రసాద్ పాండే తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఉద్యోగాల కల్పనలో చరిత్ర సృష్టించిన సీఎం జగన్

- సచివాలయాల్లో 1.34 లక్షల శాశ్వత ఉద్యోగాలు
- ఎమ్మెల్యే ఆళ్ల నాని


చిట్టివలసపాకలులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: రాష్ట్రంలో అధికారం చేపట్టిన తొలి ఏడాదే దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 1.34 లక్షల శాశ్వత ఉద్యోగాలను యువతకు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరులో 75వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. 33వ డివిజన్ 24 వ సచివాలయం పరిధిలో చిట్టివలస పాకలు ప్రాంతంలో నాని పాదయాత్రగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. అవ్వాతాతలను పింఛన్ అందుతుందా.. మహిళలకు చేయూత, ఆసరా, అమ్మ ఒడి వంటి పథకాలతో పాటు ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయా అని ఆరా తీశారు. ఏదైనా సాంకేతిక లోపంతో ప్రభుత్వ పథకం అందకపోతే వాటిని సరిచేసి అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొస్తూ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి భారీ ఎత్తున యువతకు ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. టీడీపీ హయాంలో ఎన్ని శాశ్వత ఉద్యోగాలు ఇచ్చారో ప్రజలకు తెలుసన్నారు. ఆర్టీసీలోని 56 వేల ఉద్యోగాలను రెగ్యులర్ చేయడంతో పాటు వైద్య, ఆరోగ్య శాఖలో 20 వేలకుపైగా ఉద్యోగాలను కల్పించింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. నేడు ప్రజాదరణ లేని పట్టుమని 100 మంది కూడా లేని పాదయాత్రను చేస్తూ లోకేష్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని, మిమ్మల్ని జనం నమ్మే స్థితిలో లేరని నాని చెప్పారు. తొలుత 33వ డివిజన్ కార్పొరేటర్ కత్తిరి రామ్మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి డివిజన్ నాయకులు, మహిళలు, యువత అపూర్వస్వాగతం పలికారు. కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచెన రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మహ్మద్ ఆరీఫ్, హిస్టరీ అకాడమి డైరెక్టర్ ఖైజర్, టూటౌన్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ అమీనాఅన్సారి, కార్పొరేటర్లు నున్నా స్వాతి శ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, తుమరాడ స్రవంతి, చిలకపాటి డింపుల్, పిల్లంగోళ్ల శ్రీదేవి, పొలిమేర దాసు, ఇనుపనూరి కేదారీశ్వరి, దేవరకొండ శ్రీనివాస్, కలవకొల్లు సాంబ, యర్రంశెట్టి సుమన్, జయకర్, సన్నీ చైతన్య, లీగల్ సెల్ ప్రత్తిపాటి తంబి తదితరులు పాల్గొన్నారు.

హిండెన్‌బర్గ్ నివేదికపై విచారణ చేయాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దేశంలో అదానీ ఆస్తులపై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ విడుదల చేసిన నివేదికపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ చేయాలని కాంగ్రెస్ ఏలూరు నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు డిమాండ్ చేశారు. పీసీసీ పిలుపుమేరకు సోమవారం ఏలూరు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి ఒన్‌టౌన్‌లోని స్టేట్‌బ్యాంక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ బడా బాబులు దేశాన్ని దోచుకుతింటున్నారని, అంబానీ, అదానీలను పోషిస్తూ దేశ సంపదను అమ్మేస్తూ బీజేపీ ప్రభుత్వం దేశాభివృద్ధిని నిర్వీర్యం చేయడమే కాక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో అక్కౌంటింగ్ మోసాలు చేస్తోందని, అడ్డగోలుగా షేర్లను పెంచుకుంటోందని, దీంతో దేశంలో రూ.10 లక్షల కోట్లకు పైగా మదుపరుల సంపద ఆవిరైపోయిందని వాపోయారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనంతో విచారణ చేయించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండుబోయిన చంద్రశేఖర్, ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, కొమ్మన సాంబశివరావు, ఉప్పు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలి

ఏలూరు (టూటౌన్): స్థానిక శనివారపుపేటలోని చొదిమెళ్ల రేవు శ్మశాన వాటికలో సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ కోరారు. జి.రవికిషోర్ అధ్యక్షతన సోమవారం సాయంత్రం నిర్వహించిన సీపీఎం శనివారపుపేట శాఖా సమావేశంలో కిషోర్ మాట్లాడారు. శ్మశాన వాటిక ప్రాంతంలో వాటర్ సౌకర్యం, చుట్టూ ప్రహరీ నిర్మించాలని, షెడ్లను బాగు చేయాల ని కోరారు. సమావేశంలో సీపీఎం శాఖ సభ్యులు గొట్టాపు మురళి, రంగ మణి,పిల్ల జోగి నాయుడు, కిలిమి అప్పారావు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

ఏలూరు (టూటౌన్): అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ షేక్ సాబ్జి కోరారు. ఈ మేరకు స్థానిక జ్యూట్ మిల్లు సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన చేశారు. అనంతరం ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎండీ హసీనా అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాబ్జి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ లింగరాజు, డీఎన్‌వీడీ ప్రసాద్‌లు మాట్లాడుతూ పోరాటం చేయడం వల్లే సమస్యలు పరిష్కారమవుతయాని అన్నారు. ధర్నాకు యూటీఎఫ్, వీఆర్ఓ అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలిపారు.

మహిళల అభ్యున్నతికి కృషి

ఏలూరు టౌన్: ఏలూరు పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షులు, కమిటీ మర్యాదపూర్వకంగా ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారిద్దరిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో పట్టణ సమాఖ్య అధ్యక్షులుగా ఎంపిక చేయడంపై అభినందనలు చెప్పారు. పట్టణంలోని మహిళా సంఘాల సమాఖ్య సభ్యులందరికీ అండగా ఉంటూ మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దాసరి వరలక్ష్మి, టూటౌన్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎస్‌కే అమీనా అన్సారి, కమిటీ సభ్యులు ఉన్నారు.


మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులను సత్కరించిన పట్టణ సమాఖ్య అధ్యక్షులు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	18	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	14	చిక్కుడు కాయలు	32
వంకాయలు (కాంతులు)	16	చామదుంపలు	50
వంకాయలు (తెలుపు)	18	ములక్కాడలు	12-15
బెండకాయలు	50	కంద	36
పచ్చిమిర్చి	24	బీట్‌రూట్	30
కాకర కాయలు	28-32	కీరా దోస	40
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	40
బీరకాయలు (పందిరి)	50	అల్లం	70
క్యాబేజీ	16	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	34	పాలకూర	08
దొండకాయలు	22	చుక్కకూర	08
బంగాళదుంపలు	22-24	తోటకూర	08
ఉల్లిపాయలు	24	గోంగూర	08
గోరుచిక్కుడు	40	పుదీనా	07
దోసకాయలు	28-44	బఠాణి	--
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	56
పొట్లకాయ(1)	20	చిలకదదుంప	24-38

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	36
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	38
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	34

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	19
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	21
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	21
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	33
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	23
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	34
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	33
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు - తిరుపతి	16.00	4830	33

ఎమ్మెల్సీ తలశిలకు శ్రీలక్ష్మి పరామర్శ

ఏలూరు టౌన్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం సతీమణి స్వర్ణకుమారి మృతి చెందారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సాహిత్య అకాడమి చైరపర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి విజయవాడలో తలశిల రఘురాంను సోమవారం పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుడు ఆయనకు, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.


ఎమ్మెల్సీ రఘురాంను పరామర్శిస్తున్న శ్రీలక్ష్మి

అచ్చమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి

దెందులూరు : గాలాయగూడెంలోని శ్రీ అచ్చమ్మపేరంటాలమ్మ తల్లి ఆశీస్సులు పొందడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఇడా చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం, ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు అన్నారు. సోమవారం గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి దర్శనానికి ప్రజాప్రతినిధులు విచ్చేశారు. తొలుత ఆలయ కమిటీ ప్రజాప్రతినిధులకు ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి జ్ఞాపికను ప్రజాప్రతినిధులకు అందచేసి ఘనంగా సత్కరించారు. దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డినాని, జడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, గ్రామ సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ సొంగా ప్రమీల వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు తోట వెంకన్న, నాయకులు, కార్యకర్తలు, భక్తులు ఉన్నారు.


అచ్చమ్మపేరంటాలమ్మ తల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, తదితరులు

నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి


సత్యవోలు హైస్కూల్లో నిర్వహిస్తున్న పనులు

పెదపాడు: మండలంలోని నాడు- నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలం సత్యవోలు గ్రామంలో చేట్టిన నాడు- నేడు పనులను పరిశీలించారు. క్లాస్‌రూమ్ ఫ్లోరింగ్ పనులను పరిశీలించారు. పనులు త్వరితగా పూర్తిచేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి తగు సూచనలు అందించారు. తొలుత సత్యవోలు గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలను గౌరవించి మర్యాదపూర్వకంగా వారికి అవసరమైన సేవలను త్వరితగతిన అందించాలన్నారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'కు మంచి ఆదరణ

పెదవేగి పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణిమ


వృద్ధురాలికి వైద్యం అందిస్తున్న డాక్టర్ పూర్ణిమ

పెదవేగి : ఫ్యామిలీ డాక్టర్ విధానానికి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పి పూర్ణిమ చెప్పారు. సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా పెదవేగి పీహెచ్‌సీ పరిధిలోని అమ్మపాలెం పంచాయతీ సచివాలయంలో వైద్య శిబిరం నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఇంటి వద్దే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లలేని వారికి, నిరుపేదలకు ఫ్యామిలీ డాక్టర్ విధానం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కోసం ప్రతి పీహెచ్‌సీలో ప్రభుత్వం ఇద్దరు డాక్టర్లను నియమించిందన్నారు. 104 మెబైల్ యూనిట్ తో సహా సిబ్బంది డాక్టర్ తోపాటు ఆశావర్కర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. పెదవేగి పీహెచ్‌సీ పరిధిలో 28 సచివాలయాల్లో టూర్ షెడ్యూలు ప్రకారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రదంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పాలు, గుడ్లు, పంపిణీ తీరును తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సౌందర్యలహరి దీప పూజ


సౌందర్య లహరి దీప పూజలో పాల్గొన్న భక్తులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): 91వ రామకోటి మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం విశ్వశాంతి సమాజం సభ్యులు మౌనధ్యానం, భక్తిగీతాలపానలు, హరేరామ సంకీర్తనలు చేశారు. స్వామి వారికి సహస్రనామ పూజలు నిత్య హోమం చేసి నిత్య కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా సహస్రావధాని వద్దిపర్తి పద్మాకర్ గురు మహిమ అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. రాత్రి వాగ్దేవి సౌందర్యలహరి బృందం ఆధ్వర్యంలో 100 మందితో సౌందర్యలహరి దీప పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీప లక్ష్మీ స్తోత్ర పారాయణ చేశారు. తొలుత అర్చకులు దివాకరుని వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి కాశీ విశ్వేశ్వర శర్మ విశేష పూజలు చేయగా, రామకోటి విశ్వశాంతి సమాజం అధ్యక్షుడు గాదంశెట్టి రమేష్ కార్యక్రమాలు పర్యవేక్షించారు.

డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ పునర్వ్యవస్థీకరణ


కళాశాల అభివృద్ధికి రూ.20 వేల చెక్కు అందిస్తున్న వెంకటేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక అభివృద్ధి కౌన్సిల్ (సీపీడీసీ)ను పునర్ వ్యవస్థీకరించినట్టు ప్రిన్సిపాల్, సీపీడీసీ చైర్మన్ జి.గిరిబాబు తెలిపారు. ఈ కౌన్సిల్‌లో డిగ్రీ కళాశాల అభివృద్ధికి స్థానిక పెద్దలను, నగరంలోని వివిధ రంగాల్లో నిష్ణాతులను, విద్యార్థుల తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థులను, ప్రభుత్వ ఇంజినీర్‌ను భాగస్వాములుగా చేశామన్నారు. కళాశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన కౌన్సిల్ తొలి సమావేశంలో కళాశాల స్థితిగతులపై సభ్యులు చర్చించామని, కౌన్సిల్ కార్యదర్శిగా ఈ.రఘుబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి కౌన్సిల్ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర రావు రూ.20 వేలు చెక్కు ప్రిన్సిపాల్‌కు అందజేశారు.

సత్వర సేవలు అందించండి


రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజేశ్వరి

ఏలూరు (టూటౌన్): దిశ వన్‌స్టాప్ సెంటర్‌కు వచ్చే బాధితులకు సత్వర సేవలు అందించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి ఆదేశించారు. స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని దిశ వన్ స్టాప్ సెంటర్‌ను ఆమె సోమవారం సందర్శించారు. ఈ సెంటర్‌కు వచ్చే వివిధ కేసులు, సేవలపై ఆరా తీశారు. కౌన్సెలింగ్‌కు హాజరైన కక్షిదారులకు ఆమె కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం కార్యాలయ ఫైల్స్, కేసుల రిజిస్టర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో దిశ వన్‌స్టాప్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన కమిషనర్


మేయర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమిషనర్

ఏలూరు టౌన్: ఏలూరు నగర అభివృద్ధికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. నగర నూతన కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ సోమవారం మేయర్ నూర్జహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మేయర్ సూచించారు.

హెల్మెట్ ధారణతో మేలు


హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ దుర్గాప్రసాద్

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఏలూరు ట్రాఫిక్ సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు. ఏలూరు ఇన్‌చార్జి డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు నగరంలో పలు ప్రాంతాల్లో మోటారు సైకిల్‌పై ప్రయాణించే వారికి హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అక్కడికక్కడే వాహనదారులతో హెల్మెట్లు కొనుగోలు చేయిస్తూ ధరింపజేశారు. రహదారి ప్రమాదాల్లో అత్యధికంగా మోటారుసైకిల్‌పై ప్రయాణించేవారే క్షతగాత్రులుగా మారుతున్నారని, మృత్యువాత పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు శ్రీనివాసరావు, శ్రీధర్, వెంకటేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

నీటి వినియోగం తగ్గించాలి


నీటి వినియోగంపై అలుగులగూడెం పామాయిల్ తోటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

దెందులూరు : రైతులంతా సాగులో నీటి నిల్వలు మోతాదు మేరకే అందించాలని, నీటిని అధికంగా వాడటం వల్ల భూసారానికి, దిగుబడి శాతం నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని దెందులూరు మండల వ్యవసాయ శాఖాధికారి గద్దె రమేష్, పార్టనర్స్ ఇన్ ప్రాసిపర్టీ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ మూర్తి అన్నారు. సోమవారం అలుగులగూడెంలో రైతులకు దెందులూరు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పామాయిల్ తోటలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో అతిథులు మాట్లాడుతూ వరిచేలల్లో తడి, పొడి పద్ధతుల్లో చేయడం ద్వారా భూసారం పెరగడంతో పాటు దిగుబడులు సంతృప్తికరంగా వస్తాయన్నారు. నీటి వినియోగం, సాగు పద్ధతులు, భవిష్యత్తులో నీటి కొరత, పొదుపుపై సుదీర్ఘంగా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయ కళాశాల (రాజమండ్రి) అధ్యాపకులు, విద్యార్థులు రైతులతో కలిసి ఆర్గనైజేషన్ ప్రతినిధులు మూర్తి, శ్రీలత, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు వరి పొలాన్ని పరిశీలించారు. రైతులు, ఆర్గనైజేషన్ సిబ్బంది ఉన్నారు.